ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం, సెప్టెంబరు 17, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-




## రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనవైపు

### అడుగులేసిన తెలంగాణ: ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్: తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఎమ్మెల్సీ కవిత శుభాకాంక్షలు తెలిపారు. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనవైపు అడుగులేసిన తెలంగాణ నేడు సమైక్యతా దినోత్సవం జరుపుకుంటున్నది. స్వరాష్ట్రంగా మారి సీఎం కేసీఆర్ సారథ్యంలో ప్రగతి పథంలో పయనిస్తూ దేశంలో నంబర్ వన్‌గా మారిందని ట్విట్టర్ వేదికగా ప్రజలకు శుభాకాంక్షాలు తెలిపారు. 'రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలన వైపు అడుగులేసిన తెలంగాణ నేడు సమైక్యతా దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు. స్వరాష్ట్రంగా మారి సీఎం కేసీఆర్ సారథ్యంలో ప్రగతి పథంలో పయనిస్తూ దేశంలో నంబర్ వన్‌గా మారింది. తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తోంది. స్వాతంత్ర్య సమరయోధులు, కవులు, కళాకారులను సన్మానిస్తూ, అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ.. జాతీయ సమైక్యత, సమగ్రత ఉట్టిపడేలా కార్యక్రమాలు నిర్వహిస్తూ చరిత్రలో నిలిచిపోయేలా తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను నిర్వహించుకోవడం కేవలం కేసీఆర్ విశాల దృక్పథం వల్లే సాధ్యమైంది.' అని ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు.

## దేశానికి ఆశాకిరణం

# మీరే కేసీఆర్.. మీ వెంటే మేం



- జాతీయ రాజకీయాల్లోకి రావాలని కోరుతున్నం
- మీ నాయకత్వం, దార్శనికత దేశానికి అవసరం
- మోదీ, షా రాజకీయ క్రీడతో భారత్ నాశనం
- నిర్ణయం తీసుకోండి.. మీ వెంటే నడుస్తాం
- గుజరాత్ మాజీ సీఎం శంకర్‌సింగ్ వాఘేలా

> ఫెడరల్ స్ఫూర్తిని మంటగలుపుతూ ప్రస్తుతం కేంద్రంలో నియంతృత్వ ధోరణి ప్రబలుతున్నది. దీన్ని ఇట్లనే చూస్తూ ఊరుకోలేక, ముందుండి నడిపించే నాయకత్వం లేక మాలాంటి సీనియర్లంతా ఆందోళనతో ఉన్నాం. ఈ సందర్భంలో చీకట్లో చిరుదీపమై, మీరు (కేసీఆర్) కేంద్ర విధానాలను ప్రతిఘటిస్తున్న తీరు మావంటి సీనియర్ నాయకులను ప్రభావితం చేస్తున్నది. అనుకున్నదాన్ని సాధించేదాక పట్టిన పట్టు విడువని నాయకుడిగా మిమ్మల్ని ఇప్పటికే దేశం గుర్తించింది.
>
> -శంకర్‌సింగ్ వాఘేలా

హైదరాబాద్ : వర్తమాన జాతీయ రాజకీయాల్లో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నాయకత్వం దేశానికి ఎంతో అవసరమని గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ రాజకీయవేత్త శంకర్‌సింగ్ వాఘేలా స్పష్టంచేశారు. సీఎం కేసీఆర్‌ను జాతీయ రాజకీయాల్లోకి రావాలని ఆయన ఆహ్వానించారు. సీఎం కేసీఆర్‌కు తన పూర్తి సంఘీభావాన్ని ప్రకటించారు. సీఎం కేసీఆర్‌తో కలిసి పనిచేసేందుకు ఆయన సంసిద్ధత వ్యక్తంచేశారు. మోదీ, అమిత్‌షాల వల్ల దేశం నాశనమవుతున్నదని వాఘేలా ఆవేదన వ్యక్తంచేశారు. దేశాన్ని బాగుచేయాలంటే దార్శనికత ఉన్న ఒక నాయకుడు అవసరమని, ఆ ముందు నడిచే నాయకుడు మీరే కావాలని ఆయన సీఎం కేసీఆర్‌తో అన్నారు. ఈ సంక్షోభ పరిస్థితుల నుంచి దేశాన్ని గట్టెక్కించగల శక్తి, వ్యూహం కేసీఆర్‌కే ఉన్నదని ఆయన తేల్చిచెప్పారు. ఇది తనొక్కడి అభిప్రాయం కాదని, ఎంతోమంది సీనియర్ల నిశ్చితాభిప్రాయమని ఆయన విస్పష్టం చేశారు. జాతీయ రాజకీయాల్లో సీఎం కేసీఆర్ క్రియాశీలక పాత్ర పోషించడం ద్వారా ప్రస్తుతం కొనసాగుతున్న బీజేపీ దుర్మార్గ రాజకీయాలను తిప్పికొట్టాలని, అందుకు దేశంలోని తమలాంటి అనేక మంది సీనియర్ రాజకీయ నాయకుల సంపూర్ణ మద్దతు ఉంటుందని వాఘేలా పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌తో శంకర్‌సింగ్ వాఘేలా సమావేశమయ్యారు. సుమారు ఐదు గంటలపాటు సాగిన సమావేశంలో వర్తమాన రాజకీయ పరిస్థితులు, పలు జాతీయ అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపరీత పోకడలతో సాగిస్తున్న స్వార్థ రాజకీయ క్రీడ, దేశ ప్రజలపై దాని పర్యవసానాలపై ఇరువురు నేతలు సమాలోచన జరిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, జాతి అభివృద్ధే ధ్యేయంగా రాజకీయాల్లో కొనసాగుతున్న తమ వంటి సీనియర్ జాతీయనేతలంతా ప్రస్తుత బీజేపీ రాజకీయాలపై ఆందోళనతో ఉన్నారని వాఘేలా పేర్కొన్నారు. బీజేపీ పీడన నుంచి తెలంగాణతోపాటు సహచర రాష్ట్రాల ప్రజలను విముక్తం చేయాల్సిన బాధ్యత కేసీఆర్‌పై ఉన్నదని తమ వంటి సీనియర్‌నేతలు భావిస్తున్నారని వాఘేలా స్పష్టంచేశారు. 'మీరు మీ అనుభవాన్ని కేవలం తెలంగాణకే పరిమితం చేయకుండా.. యావత్ దేశానికి విస్తరించాల్సిన సమయం వచ్చింది. నేను మీదగ్గరికి రావడానికి ముందే కాంగ్రెస్ సహా పలు పార్టీల్లోని సీనియర్ నాయకులమంతా కలిసి చర్చించుకున్నాం. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా ఉంటుందనుకున్న కాంగ్రెస్‌పార్టీ, నాయకత్వ లోపంతో కొట్టుమిట్టాడుతున్నది. బీజేపీ దుర్మార్గాలను ఎదురొనేందుకు కావలసిన రాజకీయ వ్యూహాన్ని, ఎత్తుగడలను అమలు చేస్తూ అందరినీ కలుపుకొనిపోవడంలో ఆ పార్టీ విఫలమౌతున్నది. ఈ నేపథ్యంలో దేశంలోని భావసారూప్య విపక్షాలను ఏకం చేసేందుకు మీ నాయకత్వం ఎంతో అవసరం. మీ సారథ్యంలో పనిచేయడానికి మేమంతా సంసిద్ధంగా ఉన్నాం' అని వాఘేలా ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చెప్పారు. 'మేమంతా కలిసి నిర్ణయించుకున్న తర్వాతే నేను మీతో సమావేశం కావడానికి హైదరాబాద్ వచ్చాను. ఇంకా చెప్పాలంటే వారంతా కలిసే నన్ను మీవద్దకు పంపారు. మీకు మా అందరి మద్దతు ఔట్‌రైట్‌గా ఉంటుంది. మీరు జాతీయ రాజకీయాల్లోకి వచ్చి దేశగతిని మార్చాల్సిందిగా కోరుతున్నాం. అందుకు మిమ్మల్ని జాతీయ రాజకీయాల్లోకి రావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం' అని వాఘేలా సీఎం కేసీఆర్‌ను కోరారు.



## దేశంలో నిరుద్యోగ తాండవం!

### 'జోడో' యాత్రలో రాహుల్ వ్యాఖ్యలు

కొల్లాం : దేశంలో నిరుద్యోగం తాండవిస్తోందని, దాదాపు 45 ఏళ్ల కిందట పరిస్థితి నెలకొందని కాంగ్రెస్ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ విమర్శించారు. నిరుద్యోగం పెరిగిపోవడంతో యువత తీవ్ర నిస్పృహలో కూరుకుపోయారని, వారిని బలోపేతం చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందని చెప్పారు. 9 రోజులుగా సాగుతున్న 'భారత్ జోడో' యాత్ర శుక్రవారం కేరళలోని కొల్లాం జిల్లా, నీందకర ప్రాంతానికి చేరుకుంది. శుక్రవారం ఉదయం ప్రారంభమైన పాదయాత్రలో స్థానిక జీడిపప్పు పరిశ్రమకు చెందిన కార్మికులు, పారిశ్రామిక వేత్తలు, వ్యాపార సంఘాలతో రాహుల్ చర్చించారు. కాంగ్రెస్ మిత్రపక్షాలైన ఆర్‌ఎస్పీ, ఫార్వార్డ్ బ్లాక్ నేతలతోనూ ఆయన మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు, గిరిజనులు, రైతులకు సంబంధించిన సమస్యలపై కూడా తన పాదయాత్ర ప్రత్యేకంగా దృష్టి పెడుతుందని రాహుల్ తెలిపారు. "యువత నాతో అన్ని విషయాలు పంచుకుంటున్నారు. కలిసి నడుస్తున్నారు. వారి అభిలాష చూస్తే.. అందరూ ఐక్యంగా భారత్‌ను ముందుకు నడిపించాలనే సంకల్పం

## విచ్ఛిన్నకర శక్తులకు స్థానం లేదు

### అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రం.. కులం, మతం పేరుతో చిచ్చుకు ప్రయత్నం: కేటీఆర్



సిరిసిల్ల/పాలకుర్తి, సెప్టెంబరు 16 : తెలంగాణ పోరాటాలగడ్డ మీద విచ్ఛినకర శక్తులకు స్థానం లేదని, రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంతో ముందుకు దూసుకువెళ్తోందని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో కులం, మతం పేరు మీద చిచ్చుపెట్టి మనుషుల మధ్య అంతరాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని బీజేపీ నేతలనుద్దేశించి ఆరోపించారు. శుక్రవారం తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల్లో భాగంగా సిరిసిల్ల జూనియర్ కళాశాల మైదానం, వేములవాడ గుడి చెరువు మైదానంలో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. నాలుగు ఓట్ల కోసం హిందూ ముస్లిం, పంచాయితీ పెడుతున్నారని, గతాన్ని తవ్వి పిచ్చి పిచ్చి మాటలతో రెచ్చగొడుతూ తెలంగాణ సమాజాన్ని కలుషితం చేస్తున్నారని మండిపడ్డారు. ఎనిమిదేళ్లుగా గుర్తుకురాని సెప్టెంబరు 17 కేంద్ర ప్రభుత్వానికి ఇప్పుడు గుర్తుకొచ్చిందని, ఇద్దరు ముఖ్యమంత్రులు, హోంమంత్రి అమిత్‌షా వంటి వాళ్లు ఇక్కడకు వచ్చి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం తప్ప జరిగేది ఏమీ ఉండదన్నారు. హిందూ ముస్లింలు కలిసి ఉంటే రాజకీయాలు నడువవని వారు భావిస్తున్నారని, తెలంగాణలో పోటీ కార్యక్రమాలు, పోటీ సమావేశాలు ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణ బిడ్డలకు పోరాటం కొత్త కాదని, ఉగ్గుపాలతోనే బిడ్డలకు పోరాటాన్ని నేర్పిన తెలంగాణ తల్లులు ఉన్న గడ్డ ఇది అని అన్నారు. 1940వ దశకంలో నిజాంకు వ్యతిరేకంగా, 50వ దశకంలో ఆంధ్రా, తెలంగాణ విలీనంపై, 1968లో తెలంగాణ కోసం పోరాటం జరిగిందని చెప్పారు. 2001 నుంచి కేసీఆర్ నాయకత్వంలో 14 ఏళ్ల పాటు పోరాటం చేసి తెలంగాణను సాధించుకున్నామని చెప్పారు. కాగా, విమోచనం పేరుతో బీజేపీ ముస్లింలను రెచ్చగొడుతోందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆరోపించారు. జనగామ జిల్లా పాలకుర్తిలో నిర్వహించిన వజ్రోత్సవాల్లో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంతో గాని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతోగాని బీజేపీకి ఏమైనా సంబంధం ఉందా అని ప్రశ్నించారు.

## దళితుడిని సీఎం చేసే దమ్ముందా?



సికింద్రాబాద్ : ఢిల్లీ మద్యం కుంభకోణంలో కేసీఆర్ కుమార్తె ప్రమేయం బయటపడటంతో ఆయన అంబేద్కర్ నామ స్మరణ చేస్తున్నారని.. అందుకే సచివాలయానికి అంబేద్కర్ పేరు అంటూ రాజకీయాలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. దమ్ముంటే టీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత వరకు ముఖ్యమంత్రి సీటులో దళితుడిని కూర్చోపెట్టాలని సవాల్ విసిరారు. కొత్త సచివాలయంలో సీఎం సీటులో దళితుడిని కూర్చోబెట్టే దమ్ముందా..? అని ప్రశ్నించారు.


## ఆహ్వానం

వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక

రిపోర్టర్లుగా పని చేయడానికి ఆసక్తి ఉండి ఔత్సాహికులైన యువకులకు వార్త మిర్రర్ తెలుగు డిజిటల్ దిన పత్రిక అవకాశం కల్పిస్తుంది. మండలాల వారీగా, నియోజకవర్గ కేంద్రాల వారీగా రిపోర్టర్లుగా పని చేయడానికి ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జి

9194922450



## వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన ఏబీవీపీ కార్యవర్గ సభ్యులు

వార్త మిర్రర్ న్యూస్ ఆమనగల్ సెప్టెంబర్ 16 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాల్ల పోస్టర్ విడుదల చేయడం జరిగింది నైజాం విముక్త తెలంగాణ గోడ పత్రిక ఆవిష్కరించిన నాయకులు అమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి తెలంగాణ విమోచన దినోత్సవ గోడ పత్రికను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా నగర కార్యదర్శి గోరటి భరత్ మాట్లాడుతూ తెలంగాణకు నిజాం నిరంకుశ పాలన నుండి స్వాతంత్రం సిద్ధించి 75 వ వసంతంలోకి అడుగేడుతున్న వేళ సెప్టెంబర్ 17న స్వాతంత్ర సంబరాలను ప్రజలందరూ ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిస్తూ, ఏబీవీపీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయటం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లండం మల్లేష్, నగర సంయుక్త కార్యదర్శి కోట్ర సురేష్, నాయకులు ధార భరత్,శివ గౌడ్,శివ చారి,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

### 27 పూర్తి ఇళ్ల నిర్మాణానికి ఉప్పల చేయూత

వార్త మిర్రర్ న్యూస్ వెల్జాల్ సెప్టెంబర్ 16 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామానికి చెందిన మంగళి సత్తయ్య మృతి చెందడం జరిగింది.ఈ విషయం గౌని సురేష్ గౌడ్ ద్వార తెలుసుకున్న తల్లకొండపల్లి జడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ తన ట్రస్ట్ ద్వారా 3,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బాలమోని వెంకటయ్య గౌడ్, జగదీశ్వర్ గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండ వేల్జాల గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని ఇశ్రాయపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 27 పూర్తి ఇండ్ల నిర్మాణం లో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన వారు 1) రాసులపల్లి కుమార్ 2) బరిగెల వెంకటయ్య ఇంటి నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా ఇటుక, డస్ట్ ,సిమెంట్ ఇప్పించడం జరిగింది నిరుపేద కుటుంబనికి చెందిన రా సులపల్లి కుమార్ , బరిగల వెంకటయ్య కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజీజ్, ఎంపీటీసీ అంబాజీ మాజీ సింగల్ విండో డైరెక్టర్ తిరుమణి కృష్ణయ్య గౌడ్ నాయకులు.రాజు గ్రామస్తులు.రాజు,ఎద్దుల వెంకటేష్ ,ఆర్ శంకరయ్య. శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## 75వ తెలంగాణ జాతీయ సమైక్యత ఉద్యోగంలో భాగంగా భువనగిరి పట్టణంలో భారీ ర్యాలీ



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో 75 వ తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి తెలంగాణ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పిలుపు మేరకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశాల ప్రకారం భువనగిరి నియోజకవర్గం మొత్తం సాయి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నుండి భువనగిరి పాత బస్టాండ్ వరకు విజయవంతంగా జరిగిన ర్యాలీ లొ భాగంగా ర్యకల శ్రీనివాసులు ఆధ్వర్యంలో తాజ్పూర్ గ్రామం నుండి భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు భువనగిరి నియోజకవర్గం నుండి ప్రతి గ్రామం నుండి ప్రజా ప్రతినిధులు ప్రజలు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.




## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన, తెలంగాణ విమోచన వేడుకలు ఘనంగా జరుపుదాం మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.

యాదాద్రి వార్త మిర్రర్ : యాదగిరిగుట్ట :భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా పదాదికరుల సమావేశం లో బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతు. ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమాలు కలుపుకొని యాదాద్రి జిల్లాలో ఘనంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ నాయకుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎలక్షన్ లో బిజెపి అధికారంలోకి వస్తుందని తెలంగాణలో టిఆర్ఎస్ కుటుంబ పాలనపై ప్రజలు తిరగబడే రోజు వచ్చిందని అన్నారు బిజెపి నాయకులు కార్యకర్తలు క్రమశిక్షణతో సైనికుల పనిచేసే బిజెపి జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

# మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా జరిగిన జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు



మిర్యాలగూడ వార్తా మిర్రర్ : రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించడంతో మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది ,ప్రజా నాయకులు వివిధ రంగాల ప్రజలతో భారీగా ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి రాజీవ్ స్టేడియం వరకు ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీని నల్లమోతు భాస్కరరావు గారు ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరము రాజీవ్ గాంధీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ కు ఆర్ డి ఓ రోహిత్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సచివాలయానికి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం అభినందనీయమని కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వివిధ పాఠశాలల విద్యార్థులు జాతీయ సమైక్యతను చాటేలా నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఎం సి కోటిరెడ్డి మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ,తిప్పన విజయసింహారెడ్డి డీఎస్పీ వెంకటేశ్వరరావు ,తాసిల్దార్ అనిల్ కుమార్ ,ఎంఈవో బాలాజీ నాయక్ వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతా వజ్రోత్సవ వేడుకలు అపశృతి ఎల్ఈడి స్క్రీన్ కూలీ నలుగురు విద్యార్థులకు గాయాలు



మిర్యాలగూడ వార్త మిర్రర్ : తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో శుక్రవారము స్థానిక రాజీవ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎల్ఈడి స్క్రీన్ కూలి పలువురు విద్యార్థులు గాయపడ్డారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని వివిధ పాఠశాల విద్యార్థులను భారీగా తరలించారు. ఈ వజ్రోత్సవాల సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు జాతీయ సమైక్యత పై ప్రదర్శనలు చేశారు. ఈ సభా ప్రాంగణానికి ఇరువైపులా బారి ఎల్ఈడీ డిస్ప్లే లను ఏర్పాటు చేశారు. సభకు ఎడమవైపున ఉన్న ఎల్ఈడీ రిప్లే ముందు కాకతీయ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు దగ్గరగా ఉండటంతో గాలి వాటానికి ఎల్ఈడీ డిస్ప్లే ఒక్కసారిగా విద్యార్థులపై కుప్పకూలింది. దీంతో ఏం జరుగుతుందో తెలియక విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. విద్యార్థులకు దగ్గరగా ఉన్న పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను సభా ప్రాంగణంలో ఉన్న వైద్య శిబిరానికి తీసుకువచ్చి ప్రథమ చికిత్స అందించారు. తరువాత పోలీసు అధికారులు విద్యార్థులను ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థులంతా క్షేమంగానే ఉన్నారని వైద్యాధికారులు తెలియజేశారు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ లీడర్ సామాజికవేత్త బత్తుల లక్ష్మారెడ్డి విద్యార్థులను పరామర్శించారు. భారీ ప్రమాదం తప్పడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. జాతీయ సమైక్యత కార్యక్రమాల పేరిట విద్యార్థులను ర్యాలీ కి తరలించి గంటలకొద్దీ గ్రౌండ్లో నిలబెట్టి, సభా ప్రాంగణంలో గంటలకొద్దీ విద్యార్థులను ఎండలో ఉంచటం సరైన పద్ధతి కాదని, కరోనాతో రెండు సంవత్సరాల నుండి విద్య లో తమ పిల్లలు వెనుకబడి ఉన్నారని గత కొన్ని నెలలుగా పాఠశాలను సక్రమంగా నడుస్తున్నాయని ర్యాలీ ల పేరుతో విద్యాశాఖ అధికారులు పాఠశాల యాజమాన్యాలకు ఒత్తిడి తేవటం సరైన పద్ధతి కాదని ఇకనైనా విద్యార్థులను ఇతర కార్యక్రమాలకు తీసుకుపో రాదని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర రథాన్ని ప్రారంభించిన జెడ్పిటిసి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ పాపిశెట్టి రాము



వార్త మిర్రర్ న్యూస్ ఆమనగల్ సెప్టెంబర్ 16 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర ప్రచార రథయాత్ర ప్రారంభం నేడు ఆమనగల్లు పట్టణ కేంద్రంలో అంబేద్కర్ పూలే జ్ఞాన ప్రచార రథయాత్రను జాతర కోఆర్డినేటర్ జి.సుధాకర్, కమిటీ అధ్యక్షులు కెశమల్ల బిక్షపతి ఆధ్వర్యంలో ప్రారంభించడాం జరిగింది, .ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేంద్రర్ రెడ్డి, జడ్పిటిసి అనురాధ పత్యనాయక్, సామాజిక జెఎసి పాపిశెట్టి రామ్, మున్సిపాలిటీ కమీషనర్ శాంసుందర్, తెలంగాణ ప్రజా సంఘాల జెఎసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము తిరుపతి, అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర అధ్యక్షులు కనుగుల జంగయ్య రజక, డప్పు మహేష్, డాక్టర్ వర్కల శేఖర్, మాజీ ఎంపీపీ రఘు రాములు, జాతీయ బిసి సంక్షేమ సంఘం తెలంగాణ ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్, భీమయ్య, తాండ్ర రాములు, గోరటి యాదయ్య, కట్ట రాములు, నవీన్ కుమార్ గౌడ్, కొప్పు పుల్లయ్య, కళాకారులు జగన్, సీత పెద్దయ్య.తదితరులు పాల్గొన్నారు ఆమనగల్లులో అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర రథాన్ని ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా సాంఘిక సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఆమనగల్లు జడ్పిటిసి నేనావత్.అనురాధ పత్య నాయక్, ఈ కార్యక్రమంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, పాపిశెట్టి రాము, కేశ మల్ల బిక్షపతి, ఆమనగల్ మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, రమేష్ నాయక్, యూత్ అధ్యక్షులు వడ్డే వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, పూసల భాస్కర్, తిరుపతి, శేఖర్, పెద్దయ్య యాదవ్, సుధాకర్, జంగయ్య, రాములు, భీమయ్య, వెంకటయ్య, రామచంద్రయ్య, రాఘవేందర్, రాజు , అంబేద్కర్ యువజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం మండల జనరల్ బాడీ సమావేశం



చిట్యాల వార్త మిర్రర్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఘట్టాల ను వక్రీకరించి,వీరనారి చాకలి ఐలమ్మ,పోరాటం లో ప్రాణాలు బలిదానం చేసిన దొడ్డి కొమరయ్య లను కించపరిచే వ్యాక్యలు చేసిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ రెడ్డి క్షమాపణ చెప్పాలని కెవిపియస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్,గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు. చిట్యాల లో రజక సంఘం,ఇతర వృత్తి సంఘాల ఆధ్వర్యంలో జరిపిన నిరసన,ప్రకాష్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఘట్టాల ను మత పరమైన గొడవలుగా చిత్రీకరించటం బిజెపి జాతీయ నాయకత్వానికి అలవాటు గా మారింది అని అన్నారు. ఇలాంటి నాయకులకు తెలంగాణ ప్రజల తగిన సమయం లో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీ శైలం ,సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయ్న శ్రీనివాస్ లు,రజక సంఘం జిల్లా నాయకులు అక్కనపల్లి నాగయ్య,రుద్రారపు పెద్దులు,ఐతరాజు యాదయ్య,వివిధ ప్రజా సంఘాల నాయకులు శీలా రాజయ్య,ఐతరాజు నర్సింహ,పాలమాకుల అర్జున్,కల్లూరి శత్రయ్య,మేడి పాపయ్య,గోదుమగడ్డ మల్లారెడ్డి,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ఆదుకోవటం అమోఘమైన సేవ

### మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్



హుజూర్ నగర్ సెప్టెంబర్ 15 ( వార్త మిర్రర్ ప్రతినిధి) : భవిత కేంద్రం హుజూర్ నగర్ నందు దాత (అలిశాల శ్రీను) సహకారంతో వీల్ చైర్ ను బండారు రాకేష్ కీతవారి గూడెం విద్యార్థికి నడవలేని కారణంచే స్కూల్ కు దూరం కావాల్సివస్తున్నది గమనించి ఆరోగ్యమే మహాభాగ్యం ట్రస్ట్ వారిని సంప్రదించగా వారు దాత (అలిశాల శ్రీను) సహకారంతో ఆన్లైన్ (ఫ్లిప్కార్ట్)నందు అప్పుడికప్పుడు బుక్ చేయడం (4900/-) జరిగిందని, అట్టి వీల్ చైర్ ను హుజుర్ నగర్ మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హుజూర్ నగర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రాధా దుర్గ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యతిపతిరావు లు ముఖ్య అతిధులుగా విచ్చేసి వారి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ సైదా నాయక్ మాట్లాడుతూ ట్రస్ట్ ఈ దివ్యాంగులను ఆదుకోవడం లో అమోఘమైన సేవ చేస్తున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పి పెండెం శ్రీనివాస్,ఆరోగ్యమే మహా భాగ్యం ట్రస్ట్ చైర్మన్ శీలం వెంకీ, సభ్యులు మణికుమార్, మధు, నరేష్, లింగయ్య మరియు సి ఆర్ పి కె. సైదులు ఇంకా బాబు తల్లి మరియు భవిత కేంద్రం నందలి చిన్నారులు పాల్గొన్నారు.

# గాయపడ్డ అశోక్‌ని పరామర్శించిన జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాసింగ్



వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 16 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం,మెదక్ పల్లి గ్రామ వాస్తవ్యులు, తెరాస నాయకులు అశోక్ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో గాయపడ్డ విషయం తెలుసుకోని కల్వకుర్తి అమ్మ హాస్పిటల్ లో, పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్



## తెలంగాణ జాతీయ వజ్రోత్సవం వేడుకలు

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 16 : కల్వకుర్తి నియోజకవర్గం లో తెలంగాణ కల్వకుర్తి పట్టణంలో తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవం వేడుకలో భాగంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుంచి ర్యాలీ ప్రారంభించి తర్వాత బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్లో బహిరంగ సభ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో అన్ని మండలాల అధికారులు మరియు మున్సిపల్ ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



## కరోబార్ సమస్యలు పరిష్కరించి మాకు న్యాయం చేయాలని ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత కు వినతిపత్రం అందజేసిన కారో బార్‌లు

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవల్లో భాగంగా ఈ రోజు ఆలేరు నియోజకవర్గ పరిధి లో నిర్వహించిన ర్యాలీ లో పాల్గొన్నా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారోబార్ ల సమస్యల గురించి వివరించి మాకు తగిన న్యాయం చేసి జీవో ఎంఎస్ ఎన్ ఓ 51 రద్దు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది... ఇందుకు వారు స్పందిస్తూ మీ సమస్యలు పరిశీలనలో వున్నవి త్వరలో నే మీకు న్యాయం జరుగుతుంది అని తెలియచేయడం జరిగింది... కార్యక్రమం లో అనురాధ,భాగ్య, సరోజ,జ్యోతి, రేణుక, నారాయణ, స్వామి, భాను ప్రసాద్, రామనర్సయ్య, నర్సింహా, లక్ష్మి నరసింహ పాల్గొనడం జరిగింది.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

చౌటుప్పల్, వార్త మిర్రర్: లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో పోలోజు కృష్ణమూర్తి స్మారకార్ధం కుమారుడు పోలోజు శ్రీనివాసాచారి శ్రీలతల సౌజన్యంతో చౌటుప్పల్ లోని 11వ వార్డులో ఉచిత మధుమేహ పరీక్ష శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మందికి ఉచితంగా మధుమేహ పరీక్షలు నిర్వహించి నివేదికలు అందించడమైనదని సంస్థ అధ్యక్షులు కాసుల వెంకటేశం గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, లైన్స్ క్లబ్ నాయకులు దాచపల్లి ప్రకాష్, గోశిక కరుణాకర్, కటకం ప్రశాంత్, కొసనం రామిరెడ్డి,నాంపల్లి రమేష్, ఉప్పు ఆంజనేయులు, సూరోజు సత్యనారాయణ, ప్రతాపరెడ్డి, వనం రాజు, , శ్రీరామ్ ఆర్ట్స్ శ్రీనివాసాచారి, చింతల తిరుమలరెడ్డి, తాడూరి పరమేష్ పాల్గొన్నారు.



## బాధలో ఉన్న వారికి ఉప్పల చేయూత

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 16 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామానికి చెందిన బొచ్చుపల్లి రోశయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ఈ విషయం యువ నాయకుడు తలకొండపల్లి మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి ఇమ్రాన్ ద్వారా తెలుసుకున్న తల్లకొండపల్లి జడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ తన ట్రస్ట్ ద్వారా 3,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు తలకొండపల్లి సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి 2000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు గ్రామ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య 2000 రెండు వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య , ఏంపిటిసి జోగు రమేష్,మండల్ కోఆప్షన్ సభ్యుడు ఎండి ఇమ్రాన్, ఉప సర్పంచ్ మణికంఠ, యాదయ్య బి. వెంకటయ్య బి. రాములు బి. లోకేష్ తదితరులు పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల వేడుకలు

**ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ఆధ్వర్యంలో వేలాది మందితో భారీ ర్యాలీ**

**పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**

**పాటలతో అందర్నీ అలరించిన ప్రముఖ సింగర్లు శ్రీరామచంద్ర, పర్ణిక మాన్య, సాహితీ చాగంటిలు**





వార్త మిర్రర్ సెప్టెంబర్ 16 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మంత్రి మల్లారెడ్డి, జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొదటగా కులమతాలకు అతీతంగా హిందూ, ముస్లీం, క్రైస్తవులతో కలిసి ఎమ్మెల్యే కేపి వివేకానంద్ / జీడిమెట్ల పోలీస్ స్టేషన్ నుండి వేలాది మందితో కలిసి ర్యాలీగా కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్ వద్ద ఏర్పాటు చేసిన సభ ప్రాంగణానికి చేరుకున్నారు. జాతీయ గీతాలాపన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ సింగర్లు శ్రీరామచంద్ర, పర్ణిక మాన్య, సాహితీ చాగంటిలు దేశభక్తి, ఇతర పాటలతో అందరినీ అలరించారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలోకి వచ్చి తెలంగాణ ప్రాంతం 75వ వసంతంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో గౌరవ సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపుతో మూడు రోజుల పాటు 'తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల వేడుకలు' ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, సమైక్య లీడర్లు, విద్యార్థులు, యువతి, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి: పల్లె శేఖర్‌రెడ్డి

చౌటుప్పల్, వార్త మిర్రర్: తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులని సిపిఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట 74వ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ పార్లమెంట్ సభ్యుడు రావి నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులు అన్నారు. తెలంగాణ ప్రాంతం నైజాం నవాబు చేతుల్లో బానిసత్వంతో మగ్గుతున్న తరుణంలో తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్రం కోసం రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, లాంటి అనేకమంది పోరాట యోధుల వలన తెలంగాణకు స్వాతంత్రం వచ్చిందన్నారు. అలాంటి తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర పాఠ్యాంశాలల్లో చేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, నాయకులు ఉడత రామలింగం, పిల్లి శంకర్, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, కే వెంకటేష్, నరసింహ, అంజయ్య, బిక్షపతి దాసరి యాదయ్య, గడ్డం యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాల పూజా కార్యక్రమనికి యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ ప్రత్యేక ఆహ్వానం

వార్త మిర్రర్ సెప్టెంబర్ 16 132 డివిజన్ జీడిమెట్ల పరిధిలోని, అయోధ్యనగర్ లో, తేదీ: 2022 17-09- శనివారం, ఉదయం 10:30 గంటలకు నిర్వహించే, శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలకు మరియు పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేయమని, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ ఆహ్వాన పత్రికను అందజేసిన శ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం ముఖ్య సలహాదారులు బాలరాజ్ చారి,రామాచారి, సలహాదారులు సత్యనారాయణ చారి, వీరేశం చారి,అధ్యక్షులు కొత్తపల్లి కృష్ణ చారి,ప్రధాన కార్యదర్శి వడ్ల సుభాష్ చారి, కోశాధికారి ఆంజనేయులు చారి, బ్రహ్మయ్య చారి, ఉపాధ్యక్షులు జనార్దన్ చారి, అశోక్ చారి, సంయుక్త కార్యదర్శులు నాగరాజు చారి , రమేష్ చారి, బాబు చారి, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో కోట్ల రూపాయల అవినీతి:ఎంపీ ఉత్తమ్

సూర్యాపేట జిల్లా సెప్టెంబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా: 2021 వానాకాలం ధాన్యం కొనుగోళ్లలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. గురువారం సూర్యాపేట జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆయన అనంతరం మీడియాతో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో జరుగుతున్న అనేక అంశాలపైన సంచలన వ్యాఖ్యలు చేశారు.నేరేడుచర్ల మండలంలోని రెండు పీఎస్‌సీఎస్ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు విషయంలో కోట్ల రూపాయలు అవినీతి జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు చేయకుండానే కొనుగోలు చేసినట్లు తప్పుడు పత్రాలను సృష్టించి,పీఎస్‌సీఎస్ కేంద్రాల నిర్వాహకులు కోట్ల రూపాయలను దండుకున్నారని, ధాన్యం కుంభకోణం వెలికితీయాలని పలుమార్లు జిల్లా కలెక్టర్,డీసీఓ, డీఎంలకు ఫిర్యాదు చేసినా వాస్తవాలు బయటకు రాకుండా మూడు నెలల పాటు దాచిపెట్టారన్నారు. ధాన్యం కుంభకోణం విషయంలో అధికారుల పాత్ర కూడా ఉందని ఆరోపించారు. మఠంపల్లి మండలంలో రెవెన్యూ అధికారులు సర్వే నంబర్ 540లో 46 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందని, ఆ ప్రభుత్వ భూమిని ఓ ప్రజాప్రతినిధి కబ్జాలకు పాల్పడి తన ఆధీనంలోకి తీసుకున్నాడని తెలిపారు.కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లినా తనకు పోలీసులు సహకరించడం లేదంటూ ఆర్డీవో పేర్కొనడం చాలా బాధాకరమన్నారు. దీనినిబట్టి కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తికి రెవిన్యూ అధికారులు సహకరిస్తున్నారనే అనుమానం కలుగుతుందన్నారు. నేరేడుచర్ల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూమిలో గత కొంతకాలం నుంచి పేద కుటుంబాలకు చెందిన వ్యక్తులు ఇండ్లు నిర్మాణం చేసుకొని జీవిస్తున్నారని, ఇటీవల ఆ పేదల ఇల్లు ఖాళీ చేయించి వారిని అక్కడి నుంచి వెళ్లగొట్టడం జరిగిందన్నారు. ఆ భూమిని



కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు కలెక్టర్ ఎంపిక చేయగా ఆ ప్రభుత్వ భూమి తనది అంటూ ఓ వ్యక్తి కోర్టు వెళ్లడం విడ్డూరంగా ఉందన్నారు. జిల్లాలో మూసి నదిపైన నిర్మాణంలో ఉన్న చెక్ డ్యాంల ఎంపికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. టెండర్ వేసిన వ్యక్తి ఆ తర్వాత మరో వ్యక్తికి అప్పగించి చెక్ డ్యాం నిర్మాణంలో కోట్ల రూపాయలు చేతులు మారినట్లు తమకు అనుమానం ఉందని చెప్పారు.చెక్ డ్యాం నిర్మాణాలలో జరిగిన అవతకవతలను నాబార్డ్ చైర్మన్ దృష్టికి తను తీసుకెళ్తానని తెలిపారు.



## బివిపి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల ( ఐజేయు ) సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు బాలరాజు ఘన సన్మానం

వార్త మిర్రర్ సెప్టెంబర్ 16 : కూకట్ పల్లి భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల ( ఐజేయు ) సంఘం మేడ్చల్ – మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు కూకట్ పల్లి లోని భారత్ వికాస్ పరిషత్ కార్యాలయంలో జరిగిన వేడుకలలో శుక్రవారం సత్కరించారు ఈ సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ బాధ్యులు మాట్లాడుతూ సమాజ స్థితిగతులపై తమకలాలతో పోరాటం చేసేది జర్నలిస్టులదే అన్నారు. అలాంటి జర్నలిస్టులను సత్కరించుకోవడం తమ కలిగిన గొప్ప అదృష్టం అన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కరస్పాండెంట్ అసోసియేషన్ అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, భారత్ వికాస్ పరిషత్ పంచశీల శ్రీనివాస్, సుకృత్, సత్యనారాయణ పాల్గొన్నారు.




## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జడ్పిటిసి భరత్ ప్రసాద్ పోతుగంటి

వార్త మిర్రర్ న్యూస్ కల్వకుర్తి సెప్టెంబర్ 16 : నాగర్ కర్నూల్ డిస్టిక్ కల్వకుర్తి మండలం లో తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పేరు పెట్టడాన్ని సమర్థిస్తూ సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది కల్వకుర్తి పట్టణ కేంద్రంలో తెలంగాణ జాతీయ సమైక్య ర్యాలీ విజయవంతంగా జరిగింది, అదేవిధంగా ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ,కల్వకుర్తి జడ్పిటిసి పోతుగంటి భరత ప్రసాద్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన ఉప సర్పంచ్

గరిడేపల్లి మండల పరిధిలో కట్ట వారి గూడెం హుజూర్నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచిస్థాయికి చేరుకోవాలని కట్టవారిగూడెం గ్రామ ఉపసర్పంచ్ గందె ఉపేందర్ రావు సూచించారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు లివింగ్ స్టోన్ చర్చ్ పాస్టర్ ఊటుకూరి రాజు ఆధ్వర్యంలో ద్రైసఆఫ్ మెర్సీ మినిస్ట్రీస్ వారి ఆర్థిక సహాయంతో నోటు పుస్తకాలు,పెన్నులు ఇతర సామగ్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. దాతలు ఇస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా దాతల సేవలను ఆయన కొనియాడారు. భవిష్యత్తులో కూడా గ్రామానికి ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని వారిని కోరారు. కార్యక్రమంలో దాతలు జయలాల్,స్తాన్లి,సాజి,అజయ్, ప్రేససిల్ల, ఫాస్టర్ ఊటుకూరి రాజు, గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు ఊటుకూరు వెంకయ్య, గ్రామ పెద్దలు కీత వెంకటేశ్వర్లు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



## వెంకటమ్మ మృతి బాధాకరం

### దేవరకొండ ఎమ్మెల్యేరవీంద్ర కుమార్

పీ.ఏ.పల్లి సెప్టెంబర్ 16 వార్త మిర్రర్ :: పి.ఏ.పల్లి మండలం అజ్మాపురం గ్రామానికి చెందిన సన్నాయిల వెంకటమ్మ మృతి బాధాకరం అని దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం వెంకటమ్మ మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టివియన్ రెడ్డి,ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్,పసునూరి యుగేందర్ రెడ్డి,కేసాని లింగా రెడ్డి,మేకల శ్రీనివాస్ యాదవ్, ఎన్ వి టి వేముల రాజు,బోడ్డుపల్లి కృష్ణ,శ్రీను,గోవర్ధన్,తదితరులు పాల్గొన్నారు.



## కుమారుడుని ఆశీర్వదించిన జడ్పిటిసి వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాసింగ్

వార్త మిర్రర్ న్యూస్ కల్వకుర్తి సెప్టెంబర్ 16 : కల్వకుర్తి నియోజకవర్గం చారకొండ మండలం,సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో, జరిగిన రైతు బంధు మండల అధ్యక్షుడు గజ్జె యాదయ్య మనవడి మొదటి పుట్టిన రోజు వేడుకకు హాజరై ఆశీర్వదించిన జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ టాగూర్ ఈ కార్యక్రమంలో, సర్పంచ్ విజేందర్ గౌడ్ , సింగిల్ విండో చైర్మన్ గురువయ్య , మాజీ జడ్పీటీసీ రవి ,మండల అధ్యక్షుడు రవి ,వైస్ ఎంపీపీ తనయుడు వెంకటయ్యయాదవ్ ,తెరాస నాయకులు రవీందర్ రావు , శివ, శ్రీను, జంగయ్య,రామస్వామి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి నివాళి బిజెపి నాయకులు

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం గుండ్రం పల్లి లో తెలంగాణ కు విమోచన కల్పించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కూరెళ్ళ శ్రీను, ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, నకిరేకల్ నియోకవర్గ కిసాన్ మోర్చా కన్వీనర్ జిట్ట కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షుడు పాల రవి వర్మ,విష్ణు, సుకేశ్ యాదవ్,అభినవ్ తదితరులు పాల్గొన్నారు



## సమయానికి బస్సులు నడపాలని విజ్ఞప్తి

దేవరకొండ సెప్టెంబర్ 16 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం బొల్లిగుట్టతండా గ్రామం వద్ద పీడీఎస్యూ ఆధ్వర్యంలో బస్సులు సమయానుకూలంగా నడపాలని శుక్రవారం విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర నేత నూనె సురేష్ మాట్లాడుతూ.. బస్సులు పాఠశాలల సమయాల్లో నడపాలని ఆర్టీసీ అధికారులను కోరారు. రాజకీయ పార్టీల మీటింగ్ లు ఉన్నప్పుడు బస్సులు తగ్గిస్తున్నారని దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

# అన్ని రంగాలలో యావత్ భారతానికి దిక్సూచిగా తెలంగాణ

### సెప్టెంబర్ 17 న జరుపుకునేది ముమ్మాటికీ జాతీయ సమైక్యతా దినోత్సవం : రవీంద్ర కుమార్



దేవరకొండ సెప్టెంబర్ 16 వార్త మిర్రర్ : జాతీయ సమగ్రతకు మార్గదర్శనం ముఖ్యమంత్రి కేసీఆర్ దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల సందర్భంగా దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీ గ్రౌండ్ నుంచి నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. అనంతరం జడ్పీ హైస్కూలు గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భిన్నత్వంలో ఏకత్వానికి తెలంగాణా ప్రతీక అని అది యావత్ భారతదేశానికి చాటి చెప్పేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారన్నారు.అన్ని రంగాలలో యావత్ భారతానికి దిక్సూచిగా తెలంగాణ అని, భిన్నత్వంలో ఏకత్వానికి తెలంగాణా ప్రతీక అని ఆయన అన్నారు.మహాత్ముడిగంగ,జమునా,తహజీబ్ వ్యాఖ్యలే అందుకు నిదర్శనం అని ఆయన అన్నారు.యావత్ భారతదేశానికి ఆదర్శం కావాలి అన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సంకల్పం అని ఆయన అన్నారు.ఆందులో భాగమే వజ్రోత్సవ వేడుకలు ప్రభుత్వం నిర్వహిస్తుంది అని ఆయన అన్నారు.వర్ణవ్యవస్థ,కులాల పేరుతో విభజన అందులో భాగమే అని ఆయన అన్నారు.వీటన్నింటి మీద పోరాట ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం అని ఆయన తెలిపారు.784 సంస్థనాల విలీనంతో అఖండ భారతం అని ఆయన అన్నారు.నాటి ప్రధాని నెహ్రూ చొరవతోటే హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో కలయికఅని ఆయన అన్నారు.వర్తమానానికి మన చరిత్రను తెలియ జెప్పేందుకే వజ్రోత్సవాలు అని ఆయన అన్నారు.కులాల పేరుతో,మతాల పేరుతో విచ్ఛిన్నానికి బిజెపి కుట్ర చేస్తుంది అని ఆయన అన్నారు.బీజేపీ ఉచ్చులో తెలంగాణా సమాజం పడొద్దని ఆయన తెలిపారు.సెప్టెంబర్ 17 న జరుపుకునేది ముమ్మాటికీ జాతీయ సమైక్యతా దినోత్సవం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపిరాం, డీఎస్పీ నాగేశ్వరరావు,మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహా, మార్కెట్ కమిటీ చైర్మన్ సిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య,ఎంపీపీలు నల్లగసు జాన్ యాదవ్,మాధవరం సునీతజనార్ధన్ రావు,వంగల ప్రతాప్ రెడ్డి,నున్సవత్ పార్వతిచందు నాయక్,భవాని,జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్,కంకణాల ప్రవీణావెంకట్ రెడ్డి,కేతవత్ బాలు,స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్విటీ, పిఏసిఎస్ చైర్మన్లు పల్లా ప్రవీణ్ రెడ్డి,శ్రీనివాస్ రావు,వల్లపు రెడ్డి,నాగార్జున్ రెడ్డి,సిరందాసు కృష్ణయ్య, రాజినేని వెంకటేశ్వర్ రావు,హన్మంత్ వెంకటేష్ గౌడ్, టివియన్ రెడ్డి,దొంతం చంద్రశేఖర్ రెడ్డి,వేముల రాజు,బోడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం చారిత్రాత్మకం

### దేవరకొండ శాసన సభ్యులురమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ సెప్టెంబర్ 16 వార్త మిర్రర్ : తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం చారిత్రాత్మకం దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అభివర్ణించారు. శుక్రవారం తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం పట్ల ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఎమ్మార్పీఎస్ నాయకులు సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అంబేద్కర్ పట్ల ఉన్న గౌరవాన్ని సీఎం కేసీఆర్ మరోసారి సగర్వంగా చాటుకున్నారని ప్రశంసించారు. పార్లమెంట్ భవనానికి కూడా అంబేద్కర్ పేరును పెట్టి బీజేపీ ప్రభుత్వం తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని అంబేద్కర్ పొందుపరచడం వల్లనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని, అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు సాగుతున్న తెలంగాణ పరిపాలన సముదాయమైన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టాలని సీఎం కేసీఆర్ నిర్ణయించడం తెలంగాణకే గర్వకారణమని తెలిపారు.సీఎం కేసీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం భారతదేశానికి ఆదర్శమని స్పష్టం చేశారు. అంబేద్కర్ స్ఫూర్తి తో అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం మరో చారిత్రక నిర్ణయాన్ని తీసుకుందని చెప్పారు. ఢిల్లీలో నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని సీఎం కేసీఆర్ చేస్తున్న డిమాండ్ ను, తెలంగాణ అసెంబ్లీ పంపించిన తీర్మానాన్ని బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం స్వీకరించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెడితే భారతదేశం ప్రతిష్ట,గౌరవం ప్రపంచవ్యాప్తంగా మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. కాబట్టి పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టి రాజ్యాంగం పట్ల ఉన్న చిత్తశుద్ధిని బీజేపీ నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ దిశగా తెలంగాణ బీజేపీ నేతలు కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాస భాస్కర్, ముదిగొండ ఏలేష్,వింజమూరి రవి,ఎర్ర విజయ్,సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు గండ్ర పరామర్శ

రేగొండ: వార్త మిర్రర్ : రేగొండ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మృతులకు కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం పరామర్శించారు. తిరుమలగిరి తనికెళ్ళ లక్ష్మి , పెద్దపల్లి దాట్ల రాజయ్య , గడిపల్లి కట్కూరి లక్ష్మి , ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను సత్యనారాయణ రావు పరామర్శించి ఓదార్చారు. తొలుత మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, నాయకులు మేకల భిక్షపతి, సామల సురేందర్, సారంగపాణి, విజేందర్, శ్రీను, జనార్ధన్ ,రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నకిరేకల్ మినీ స్టేడియంలో ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





నకిరేకల్ వార్త మిర్రర్: నకిరేకల్ మినీ స్టేడియంలో తెలంగాణ జాతీయ వజ్రోత్సవాలలో భాగంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ సమరయోధుల స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రగతి పాలన సాగిస్తున్నారని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు, హైదరాబాద్ సంస్థాన విముక్తి కోసం జరిగినా తెలంగాణ విమోచనోద్యమానికి ప్రతీకగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల్లో భాగంగా నకిరేకల్ మినీ స్టేడియంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సమావేశానికి నియోజకవర్గ నలుమూలల నుండి భారీ ఎత్తున విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు తరలివచ్చారు, ఈ సమావేశానికి నల్గొండ జెడ్పీ ఛైర్మన్ బండా నరేందర్ హాజరయ్యారు, ఈ సంధర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పోరాటపటిమ, సంస్కృతి, సంప్రదాయాలు, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం ఘనంగా చాటేలా మూడు రోజులపాటు ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలు నిర్వహించేలా సిఎం కేసీఆర్ ఆదేశాలిచ్చారన్నారు, దేశం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తులను సీఎం కేసీఆర్ గుండెల్లో పెట్టుకున్నారని ఆయన తెలిపారు, సామాజిక పోరాట రథసారథి, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వలనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాకరమయ్యిందని, ఆయనకు దేశ ప్రజలు ఎల్లవేళల ఋణపడి ఉంటారని అన్నారు, భారతదేశ అత్యున్నత చట్టసభకు అంబేద్కర్ పేరు పెట్టాలని తెలంగాణ అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించి చారిత్రక సన్నివేశానికి శ్రీకారం చుట్టి, తెలంగాణ నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరును పెట్టి చరిత్రలో నిలిచిపోయారన్నారు, కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం అడుగున ఆటంకాలు సృష్టిస్తుందని ఆయన మండిపడ్డారు, ధాన్యం కొనుగోలు విషయంలో గందరగోళం సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కుట్ర చేసిందని, మిషన్ భగీరథ పై ద్వంద వైఖరి ప్రదర్శించిందని ఆరోపించారు, పెంచిన పెట్రోల్ డీజిల్ ధరను రాష్ట్ర ప్రభుత్వమే తగ్గించాలని అసత్య ప్రచారం చేసిందని, కెసిఆర్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తుంటే మరోవైపు కేంద్ర ప్రభుత్వం కరెంట్ మీటర్లు పెట్టాలని ఒత్తిడి తెస్తుందని విరుచుకుపడ్డారు, ప్రపంచంలోనే అతిపెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టుగా పేరుగాంచిన కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాల్సిందిపోయి డిపిఆర్ ఇవ్వలేదని నిందలేస్తుందని దుయ్యబట్టారు, ప్రతీ విషయంలో తెలంగాణకు అన్యాయం చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి ఆటంకాలు సృష్టిస్తుంది కేంద్ర మోడీ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు, దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో ఉన్నాయన్నారు, ప్రధాని మోడీ సొంత రాష్ట్రంలో కూడా ఇవ్వనన్ని పెన్షన్లు సిఎం కేసీఆర్ తెలంగాణలో ఇస్తున్నారని తెలిపారు, రెండవసారి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు సిఎం కేసీఆర్ ఆశీస్సులతో, మంత్రులు కెటిఆర్, జగదీశ్ రెడ్డి గారి ఆశీస్సులతో నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా 5 కోట్లతో 23 రైతువేదికలను నిర్మించడం జరిగిందని, 16 కోట్లతో నకిరేకల్ 126 వైకుంఠ దామాలను, 19 కోట్లతో 126 పల్లె ప్రకృతి వనాలను నిర్మించడం జరిగిందని, 5 కోట్లతో 11 బృహత్ పల్లె ప్రకృతి వనాలను నిర్మించడం జరిగింది, 5 కోట్లతో 128 క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడం జరిగింది, 4 కోట్లతో 270 గొర్రెల యూనిట్లను పంపిణి చేయడం జరిగింది, 6 కోట్లతో 5 కోట్ల చేప పిల్లలను పంపిణి చేయడం జరిగిందని తెలిపారు, 80 లక్షలతో నకిరేకల్ పట్టణంలో వైకుంఠదామం నిర్మించడం జరిగిందని, 50 లక్షలతో నకిరేకల్ బస్ స్టాండ్ ను పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు, 100 కోట్లను అయిటిపాముల లిఫ్ట్ కు మంజూరు చేయించడం జరిగిందన్నారు, 32 కోట్లను నకిరేకల్ పట్టణంలో వంద పడకల ఆసుపత్రికి, 26 కోట్లను నకిరేకల్ పట్టణంలో సెంట్రల్ లైటింగ్, డివైడర్స్ నిర్మాణానికి, చెరో 50 లక్షలను నకిరేకల్ పట్టణంలో క్రిస్టియన్,ఎస్ సి కులస్తులకు స్మశానవాటికల నిర్మాణానికి మంజూరు చేయించడం జరిగింది, చెరో 2 కోట్లతో నకిరేకల్ చిట్యాల పట్టణంలో వెజ్ %డ% నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టామని తెలిపారు, చెరో 20 కోట్లతో చిట్యాల, నకిరేకల్ మున్సిపాలిటీలో సిసి రోడ్లు, డ్రైనేజీలను నిర్మించడం జరిగిందని తెలిపారు, 80 కోట్ల రూపాయలను ఉదయ సముద్రం ప్రాజెక్ట్ కు పెండింగ్ పనులకు మంజూరు చేయించడం జరిగిందన్నారు, 6500 మంది కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు 65 కోట్ల రూపాయలను, 4500 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు 17 కోట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు, 87 వేల మంది రైతులకు రైతుబంధు పథకం ద్వారా 105 కోట్లను పంపిణి చేస్తున్నామని తెలిపారు, 850 మంది రైతుభీమా లబ్దిదారులకు 35 కోట్లను పంపిణి చేయడం జరిగిందని అన్నారు, 60 కోట్లతో నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా సి సి రోడ్లు, డ్రైనేజిలను నిర్మించడం జరిగిందన్నారు, ప్రతీ నెలా 43 వేల మంది ఆసరా పెన్షన్ల లబ్దిదారులకు 10 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు, ఇంతటి సంక్షేమం కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని, ప్రజలందరి ఆశీస్సులతో మళ్లీ కేసీఆరే సిఎం అవుతారని ఆయన తెలిపారు అనంతరం సభకు వచ్చిన మహిళలతో కలిసి ఆడిపాడి సభికులను ఎమ్మెల్యే చిరుమర్తి ఆనందపరిచారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## రైతన్నలారా జాగ్రత్త

### గోలి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర నాయకులు తెరసా పార్టీ

### కర్ణాటకలో ఆకుపచ్చని పురుగు కలకలం

### పురుగు కాటుకి ఇద్దరు యువకులు మృతి



వార్త మిర్రర్ న్యూస్ కల్వకుర్తి సెప్టెంబర్ 16 : కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు రైతులకు తెలియపరచడం ఏమనగా పత్తి పొలంలో ఆకుపచ్చని పురుగు కలకలం రేపుతుంది అందుకని రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో భాగంగా కర్ణాటకలో ఇద్దరు యువకులు ఆకుపచ్చని పురుగు కాటుకు బలి అయ్యారని మనకు తెలిసిన విషయమే అందుకని మీరు జాగ్రత్తగా ఉండాలని ఆకుపచ్చని పెరుగు కరిస్తే ఐదు నిమిషాలలో చనిపోవడం జరుగుతుందని తెలుస్తుంది ఇది పాము కంటే విషయమైన పురుగుని దీని కాటు పాము కంటే విషయమైనా పురుగు ఆకుపచ్చని పురుగు అని పత్తి చేలల్లో ఇప్పుడు కలకలం రేపుతుంది అందుకే మీరు జాగ్రత్తగా ఉండాలని కోరుకుంటున్నాను



## టిఆర్ఎస్ పార్టీలోకి 60 మంది చేరిక

వార్త మిర్రర్ న్యూస్ కడ్తాల్ సెప్టెంబర్ 16 : రంగారెడ్డి జిల్లా కర్తాల్ మండలం రావిచెడు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు మరియు 60 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పార్టీ కండువా కప్పి టిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దశరథ్ నాయక్ రైతు అధ్యక్షులు వీరయ్య పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ వెల్దండ జెడ్పీటీసీ విజిత రెడ్డి కర్తాల్ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి. మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి కర్కల్పాడ్ ఎంపిటిసి లచ్చిరామ్ నాయక్ మర్రిపల్లి సర్పంచ్ జంగయ్య రావిచెడు మాజీ సర్పంచ్ కష్ణ నాయక్ టిఆర్ఎస్ నాయకులు వెంకటయ్య రమేష్ బాలకృష్ణ లింగం ఖాదర్ జలంధర్ రెడ్డి బిక్షపతి బిక్య సాయి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ దేవాలయాల్లో కళ్యాణకట్ట. మంగళ వాయిద్యాలు నాయి బ్రాహ్మణులకే కేటాయించాలి

### కార్పొరేషన్ సెలూన్లను రద్దు చేయాలి నాయి బ్రాహ్మణులకే కేటాయించాలి

### వనస్థలిపురం నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు రాపర్తి రవీందర్ నాయి



యాదాద్రి వార్త మిర్రర్ : వనస్థలిపురం నాయి బ్రాహ్మణ సంఘం ప్రపంచ క్షౌర కారుల దినోత్సవ సందర్భంగా. సమావేశంలో రాపర్తి రవీందర్ నాయి మాట్లాడుతూ "కార్పొరేషన్ సెలూన్ల "డ్యూటీ పార్లర్ " స్పా " పేర్లతో వ్యాపార ముసుగులో వ్యభిచారం చేస్తున్నారు మా నాయి బ్రాహ్మణుల. వృత్తిని. వ్యభిచారంగా మారుస్తూ. మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. ఎన్నో పేర్లతో నిర్వహిస్తున్న సెల్లోన్లను అనుమతులు రద్దు చేయాలి నాయి బ్రాహ్మణులకే సెలోన్లు అనుమతులు ఇవ్వాలి అన్నారు రాపర్తి రవీందర్ నాయి. తెలంగాణ రాష్ట్రంలో దేవాదాయ శాఖలో కళ్యాణకట్ట. మంగళ వాయిద్యాలు. నాయి ఇతరులకు కేటాయించకుండా. నాయి బ్రాహ్మణులకు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## ఫ్రెండ్స్ యూత్ గణనాధుని లడ్డూను మూడు లక్షల 1000 రూపాయలకు సొంతం చేసుకున్న వెంకట్రామిరెడ్డి మహేందర్ రెడ్డి

వార్త మిర్రర్ సెప్టెంబర్ 16 : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద నిర్వహించిన లడ్డు వేలంలో పాల్గొని నవరాత్రులు పూజలు అందుకున్న మహా లడ్డు ప్రసాదంను 3,01000 రూపాయలకు సొంతం చేసుకున్న వెంకట్రామిరెడ్డి మహేందర్ రెడ్డి, కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు



## జడ్పిటిసి పరామర్శించిన చైర్పర్సన్: గండ్ర జ్యోతి

రేగొండ : వార్త మిర్రర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం జెడ్పిటిసి సాయిని విజయ ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి రావడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం వరంగల్ రూరల్ జడ్పీ చైర్పర్సన్, టిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి జెడ్పిటిసి విజయం ను పరామర్శించు ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని తన ఆకాంక్షను తెలియజేశారు.

# ఐలమ్మ పోరాటాన్ని అవమానించిన ప్రకాష్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

### బిబివిఐవి మరియు టీఆర్ఆర్ఎస్ సంయుక్తంగా చేస్తున్న డిప్తీ బొమ్మ దహనంను అడ్డుకున్న పోలీసులు



వార్త మిర్రర్ సెప్టెంబర్ 16 హైదరాబాద్ అంబర్ పేట్ : భూమి కోసం భుక్తి కోసం బానిసల విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన వీరనారి చిట్యాల ఐలమ్మ మరియు దొడ్డి కొమురయ్య పోరాటాలను చిట్టెలుకతో పోల్చడం రెండు గ్రామాల పోరాటం అని తక్కువచేసి మాట్లాడిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రకాష్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని బడుగు బలహీన వర్గాల ఐక్యవేదిక అధ్యక్షులు అన్నారు. బడుగు బలహీన వర్గాల ఐక్యవేదిక(బిబివిఐవి) మరియు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి(టీఆర్ఆర్ఎస్) సంయుక్తంగా నిర్వహిస్తున్న డిప్తీ బొమ్మ దహన కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం హైదరాబాద్ అంబర్ పేట్ చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రకాష్ రెడ్డి మాటలకు నిరసనగా డిప్తీ బొమ్మను దహనం చేయబోతున్న సమయంలో పోలీసులు అడ్డుకోవడంతో నిరసనకు దిగి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎరుకల మహేందర్ గౌడ్ మాట్లాడుతూ పోరాట చరిత్ర తెలువని మీరు కనీసం తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొనని బీజేపీ నాయకుడు ప్రకాష్ రెడ్డి ఐలమ్మ గురించి మాట్లాడడం తగదన్నారు.24 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పనిచో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య,మెదక్ జిల్లా అధ్యక్షులు కర్రొల్ల కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొమ్మరాజుల కృష్ణ, నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్లనర్వ శ్రీశైలం,హైదరాబాద్ జిల్లా వర్కింగ్ సెక్రటరీ సిహెచ్. బాలకృష్ణ,అంబర్ పేట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సోమరాజు రాజు ,మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ మాదిగ, అబిషేక్ మరియు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవ వేడుకలు





పరకాల: వార్త మిర్రర్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ సమైక్యత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. నేటి ర్యాలీ కార్యక్రమాల్లో బాగంగా పరకాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద ర్యాలీని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి , ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.అశేష జనవాహినితో కలిసి పాల్గొని ప్రజల్లో ఉత్సాహం నింపారు.అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వజూనియర్ కళాశాల వరకు జరిగిన ఈ ర్యాలీలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి జాతీయ సమైక్యతా దినోత్సవ స్ఫూర్తిని చాటారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి,డిఆర్డీఓ ఏ.శ్రీనివాస్ కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్, ఎంపిపిలు, జెడ్పిటిసిలు,మార్కెట్ చైర్మన్లు,జిల్లా రైతుబంధు కన్వీనర్,గ్రంథాలయ చైర్మన్, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు,సొసైటీ చైర్మన్లు, జిల్లా పరిషత్ సీఈఓ వెంకటేశ్వర రావు,జిల్లా పంచాయతి అధికారి జగదీశ్వర్,కమిషనర్ శేషాంజనేయులు , ఏసీబీ శివరామయ్య , పెద్ద ఎత్తున ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ పతకాన్ని ఎగురవేసిన కోలన్ శంకర్‌రెడ్డి




బాలాపూర్, వార్త మిర్రర్ : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని, బాలాపూర్ లోని బురుజు పై త్రివర్ణ పతాకం మహేశ్వరం నియోజకవర్గ రాష్ట్ర బీజేపీ నేత కొలను శంకర్ రెడ్డి ఎగురవేశారు . సెప్టెంబర్ 17 న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ టూరిజం సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామాలలోని రజాకారుల బారినుండి కాపాడుకొనుటకు ఏర్పాటు చేసుకున్న నిఘా కేంద్రాలైన గ్రామ బురుజు కట్టడాలపై జాతీయ త్రివర్ణ పతాకం ఎగుర వేయాలన్న సూచనల మేరకు మహేశ్వరం నియోజకవర్గంలోని ,,బాలాపూర్ మండల కేంద్రంలో ఉన్న బురుజు పై , జాతీయ త్రివర్ణ పతాకాన్నీ బి బిజెపి నియోజకవర్గం రాష్ట్ర నేత, బాజీ సింగిల్విండో చైర్మన్ కొలను శంకర్ రెడ్డి బిజెపి శ్రేణులతో కలిసి ఎగర వేశారు. ఈ , సందర్భంగా కొలను శంకర్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాదు సంస్థానంలో నిజాం నవాబులు పరిపాలిస్తున్న తరుణంలో తెలంగాణ పౌరులను ఊచ కోతకోస్తూ, %జ% హత్యలు అత్యాచారాలతో గజగజలాడుతున్న తరుణంలో ఈ సంస్థానాన్ని పాకిస్థాన్లో విలీనం చేస్తానని, పాకిస్తాన్ గా ఏర్పాటు చేయాలని పాకిస్తాన్ ను కోరడం దేశ వ్యతిరేక చర్యగా బీజేపీ భావిస్తోంది, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సహకారంతో యాక్షన్ జరిపిన తర్వాతే రజాకార్లు జాతి వ్యతిరేక శక్తులు, దేశానికి స్వతంత్రం వచ్చిన పదమూడు మాసాల తరువాత సెప్టెంబర్ 17, 1948 రోజున తెలంగాణ ఆంధ్ర రాష్ట్రంగా ప్రకటించడం జరిగినది. ఈ పోరాటం ఈ త్యాగం యొక్క త్యాగాన్ని చెప్పడం కోసం నేటి తరాన్ని అందించడం కోసమే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాల్సిన అవసరం ఉందని భారతీయ జనతా పార్టీ మొదటి నుంచి డిమాండ్ చేస్తూ వస్తుందని కొలను శంకర్ రెడ్డి తెలిపారు. ఆనాడు తెలుగుదేశం, ఈనాడు టిఆర్ఎస్ నోరు మెదపక ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించగానే, ముఖ్యమంత్రి కెసిఆర్ వెన్నులో వణుకు పుట్టి సెప్టెంబర్ 17 వ తేదిని జాతీయ సమగ్ర దినోత్సవం అంటూ కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు.

## బాలన్న నేతృత్వంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



సరూర్ నగర్, వార్త మిర్రర్ : నూతనంగా నిర్మిస్తున్న తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి .. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ. నూతనంగా నిర్మిస్తున్న.. భారత పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్ర శాసనసభలో సభ్యులందరి చేత ఏకగ్రీవంగా తీర్మానం చేసినందుకు సరూర్ నగర్ పట్టణంలో వందలాది మంది టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు దళిత సంఘాల నాయకులు తెలంగాణ మాలల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు .... మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బేరా బాలకిషన్ నాయకత్వంలో ముఖ్యమంత్రి “"కేసీఆర్ చిత్రపటానికి “పాలాభిషేకం నిర్వహించారు........ ఈ సందర్భంగా బేర బాలకిషన్ మాట్లాడుతూ చారిత్రాత్మకమైన “"తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి” నిండు హృదయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవ తీసుకుని “"అంబేద్కర్ పేరు” పెట్టారని చరిత్రలో హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోతారని కొనియాడారు. అదేవిధంగా”" పార్లమెంట్ భవనాన్నికి “ కూడా అంబేద్కర్ పేరు పెట్టడానికి తీవ్రంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ని తెలంగాణా ప్రజలు చిరస్థాయిగా గుర్తుంచుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం టిఆర్.ఎస్ యువజన విభాగం అధ్యక్షులు లోక సాని కొండల్ రెడ్డి... హైదరాబాద్ మాజీ మార్కెట్ చైర్మన్.. దివిజన్ ప్రెసిడెంట్ మహేందర్ యాదవ్ బోయిని సీనియర్ టిఆర్ఎస్ నాయకుడు డివిజన్ మాజీ అధ్యక్షులు ఇంటూరి అంకి రెడ్డి.పోలే అరవింద్ కుమార్(విక్కీ ).. తునికి పద్మాకర్...మద్దూరు సాయి మొగిల్ల మల్లేష్.. కట్ట ప్రవీణ్ ముదిరాజ్.. వెంకటేశం మాదాసు అభిలాష్ గౌడ్ మహమ్మద్ సలీం ..లతో పాటు వందలాదిమంది హర్షధ్వనాలు చేస్తూ కార్యక్రమం లో పాల్గొన్నారు

## సామాజికవేత్త డా.గణగళ్ల కు “ విశిష్ట సేవ రత్న “ అవార్డు ప్రధానం



హైదరాబాద్, వార్త మిర్రర్ : అర్పిత సాంస్కృతిక సేవా సంస్థ నిర్వాహకుడు డా.గణగళ్ళ విజయ్ కుమార్ కు విశిష్ట సేవారత్న అవార్డును న్యూఢిల్లీలోని ఆఫ్గానిస్తాన్ దేశానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ తమన్ బహులాల్ శుక్రవారం సాయంత్రం ప్రధానం చేశారు. వరల్డ్ మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. దేశ, అంతర్జాతీయ సాంస్కృతిక, సేవా సంస్థల ద్వారా పలు పదవులను నిర్వహిస్తూ విజయ్ కుమార్ ఒక్క ప్రాంతానికే పరిమితం కాకుండా జాతీయస్థాయిలో కార్యక్రమాలు జరుపుతూ ఇరు తెలుగు రాష్ట్రాలకే వన్నెతెస్తున్నారని అభినందించారు. దేశంలోనే 29 రాష్ట్రాల నుంచి ఎంపికైన 40 మంది అవార్డు గ్రహీతలలో విజయ్ కుమార్ ఒకరని తెలిపారు. ఏ ఒక్కరూ రాత్రికి రాత్రి గుర్తింపు పొందలేరని 32 సంవత్సరాలుగా విజయ్ కుమార్ చేస్తున్న సేవలకు ఈ అవార్డు వరించిందని ఆయన వివరించారు. సామాజిక చైతన్యానికి ప్రతి పౌరుడు కృషిచేయాలని బహులాల్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. భారతదేశ చరిత్రలో రాజకీయ చైతన్యం మెరుగ్గా ఉంటుందని అందుకు తగ్గట్టుగా సామాజిక చైతన్యం యువత కన పరచాలని తెలిపారు. రిటైర్డ్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ గణగళ్ళ నిర్వహించిన కార్యక్రమాలలో అనేక రాష్ట్రాలలో గల తెలుగు ప్రతిభావంతులు హాజరు కావడం పలు సందర్భాలలో చూశానని వివరించారు. సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది డా.సునీల్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ జాతి ఔనత్యాన్ని చాటి చెప్పేది కళ లేనని ఇందుకు డా.గణగళ్ళ కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ చిత్రసీమకు చెందిన ప్రముఖ కమెడియన్ ఆర్టిస్ట్ గులాటి, న్యాయవాది ఉషా గాంధీ, యాంకర్ అమిత్ గుప్తా హాజరయ్యారు. మెజీషియన్ డాక్టర్ సి.పి యాదవ్ ప్రదర్శన ఆద్యంతం ఆహూతులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన సుంకిరెడ్డి రవీందర్ (మహబూబ్ నగర్), కల్వకుంట్ల రాజశేఖర్ రెడ్డి (కరీంనగర్), సత్య శ్రీ కుమార్ రాజా (కాకినాడ), సర్కిల్ ఇన్స్పెక్టర్ డా.అరికొండ సీతయ్య (మహబూబ్ నగర్), ఎల్.వినాయకం రెడ్డి (చిత్తూరు), డాక్టర్ మేడూరి సత్యనారాయణమూర్తి (ప.గో జిల్లా) ల నుంచి పలు అవార్డులు అందుకున్నారు.



# గౌతమ్ అదానీ అదుర్స్.. ప్రపంచ నెం 2 సంపన్నుడిగా అవతరణ

న్యూఢిల్లీ: భారతీయ వ్యాపారవేత్త, అదానీ గ్రూపు సంస్థల అధినేత గౌతమ్ అదానీ అరుదైన ఘనతను సాధించారు. ఫ్రాన్స్ వ్యాపారవేత్త ఎల్‌వీఎంహెచ్ అధినేత బెర్నార్డ్ అర్నాల్ట్‌ను అధిగమించి... ప్రపంచ సంపన్నుల జాబితాలో నంబర్ 2 స్థానాన్ని అధిరోహించారు. ఫోర్బ్స్ రియల్-టైమ్ బిలియనీర్ జాబితాలో శుక్రవారం ఆరంభ సమయంలో ఎలక్ట్రిక్ కార్ల దిగ్గజం టెస్లా అధినేత ఎలాన్ మస్క్ తర్వాతి స్థానంలో అదానీ నిలిచారు. బెర్నార్డ్ అర్నాల్డ్ దాటి రెండవ స్థానానికి చేరారు. ఫోర్బ్స్ డేటా ప్రకారం.. గౌతమ్ అదానీ, ఆయన కుటుంబ కుటుంబం సంపద విలువ 155.4 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే భారతీయ కరెన్సీలో సుమారు రూ.12.39 లక్షల కోట్లుగా ఉంది. ఇదే సమయంలో బెర్నాల్ అర్నాల్ట్ సంపద విలువ 155.2 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇండియన్ కరెన్సీలో రూ.12.37 లక్షల కోట్లుగా ఉంది. వీరిద్దరి సంపదల మధ్య వ్యత్యాసం స్వల్పంగా ఉన్నప్పటికీ టెక్నికల్‌గా అదానీ రెండవ స్థానంలో, అర్నాల్ట్ 3వ స్థానంలో నిలిచారు. కాగా ఫోర్బ్స్ బిలియనీర్స్ జాబితాలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ నంబర్ 1 స్థానంలో ఉన్నారు. 273.5 బిలియన్ డాలర్ల సంపదతో ఆయన ఎవరికీ అందనంత ఎత్తులోఉన్నారు. ఆ తర్వాత గౌతమ్ అదానీ, అర్నాల్ట్, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్(149.7 బిలియన్ డాలర్లు) వరుస స్థానాల్లో నిలిచారు. భారతీయ సంపన్నుల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్, ఎండీ ముకేష్ అంబానీ 92.3 బిలియన్ డాలర్లతో 8వ స్థానంలో నిలిచారు. ఇక మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ 105.3 బిలియన్ డాలర్లు, ల్యారీ ఎల్లిసన్ 98.3 బిలియన్ డాలర్లు, దిగ్గజ ఇన్వెస్టర్ వారెన్ బఫెట్ 96.5 బిలియన్ డాలర్లతో ముకేష్ అంబానీ కంటే ముందు స్థానాల్లో ఉన్నారు.

**ప్రపంచ -10 కుబేరుల జాబితా :** 1. ఎలాన్ మస్క్ - 273.5 బిలియన్ డాలర్లు. 2. గౌతమ్ అదానీ - 155.4 బిలియన్ డాలర్లు. 3. బెర్నార్డ్ అర్నాల్ట్, అతడి కుటుంబం - 155.2 బిలియన్ డాలర్లు. 4. జెఫ్ బెజోస్ - 149.7 బిలియన్ డాలర్లు. 5. బిల్ గేట్స్ - 105.3 బిలియన్ డాలర్లు. 6. ల్యారీ ఎల్లిసన్ - 98.3 బిలియన్ డాలర్లు. 7. వారెన్ బఫెట్ - 96.5 బిలియన్ డాలర్లు. 8. ముకేష్ అంబానీ - 92.3 బిలియన్ డాలర్లు. 9. ల్యారీ పేజ్ - 98.0 బిలియన్ డాలర్లు10. సెర్గీ బ్రిన్ - 85.4 బిలియన్ డాలర్లు.

కాగా గౌతమ్ అదానీ గత కొన్నేళ్లుగా తన వ్యాపారాలను వేగంగా విస్తరిస్తున్నారు. పోర్టుల నుంచి విద్యుత్ వరకు, సిమెంట్ నుంచి డేటా సెంటర్ల వరకు చాలా రంగాల్లో ఆయన అడుగుపెట్టారు. భారత్‌లోనే అతిపెద్ద ప్రైవేటు సెక్టార్ పోర్ట్, ఎయిర్‌పోర్టు, సిటీ-గ్యాస్ డిస్ట్రిబ్యూటర్, కోల్ మైనింగ్‌ను అదానీ గ్రూపు చేపడుతోంది. మరోవైపు అదానీ గ్రూపు విభాగం అదానీ విల్మర్ దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తరించాలని ప్రయత్నిస్తోంది. ఈ దిశగా అడుగులు కూడా వేస్తోన్న విషయం తెలిసిందే.

## గుడ్‌న్యూస్.. బంగారం ధర తగ్గింది

భారతదేశంలో బంగారం ధర సెప్టెంబర్ 16, 2022న 24 క్యారెట్లు మరియు 22 క్యారెట్లకు తగ్గుతూనే ఉంది. శుక్రవారం నాటికి భారతదేశంలో 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) రూ. 49,930 కాగా, 22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) రూ. 45,730గా ఉంది. గత 24 గంటల్లో బంగారం ధర 24 క్యారెట్లు (10 గ్రాములు), 22 క్యారెట్లు (10 గ్రాములు) రూ. 220 తగ్గింది. ఇక వెండి ధరల విషయానికొస్తే.. ప్రస్తుతం హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ61,100కు లభిస్తోంది. విజయవాడ, విశాఖ, చెన్నై, బెంగళూరు, కేరళ నగరాల్లో కూడా ఇదే ధరకు లభిస్తోంది. ఇదే వెండి ఢిల్లీ, కోల్‌కతా నగరాల్లో రూ.57,000లకు లభిస్తోంది.

# 12 శాతం ఎస్టీ రిజర్వేషన్లు పెంచాలి

## పెంపునకు తక్షణమే సీఎం కేసీఆర్ చర్యలు తీసుకోవాలి



ఎల్బీనగర్, వార్త మిర్రర్ : ఎస్టీ రిజర్వేషన్ పెంచుతానని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ మాట నిలబెట్టుకోవాలని సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే గాంధీ నాయక్, రమావత్ చందు నాయక్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో ఎల్బీనగర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ అంబేద్కర్ విగ్రహాల ఎదుట ఏర్పాటు చేసిన సమావేశంలో గాంధీ నాయక్ మాట్లాడుతూ బంజారా భవన్ ప్రారంభోత్సవం సందర్భంగా గిరిజన రిజర్వేషన్ పెంపు పై సీఎం కేసీఆర్ హామీ నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో గిరిజనులు ముందు వరుసలో ఉన్నారని అయినవారు రాష్ట్రం వచ్చిన తరువాత కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వయంగా సీఎం కేసీఆర్ ఉమ్మడి రాష్ట్రంలో గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారని జిల్లాల వారీగా వీరి జనాభా 12 శాతం ఉంటుందని వీరికి ఆరు శాతం రిజర్వేషన్ సరిపోవడం లేదని గిరిజనులకు రిజర్వేషన్ పెంచుతామని హామీ ఇచ్చిన కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రి అయిన సమస్యను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. మొట్టమొదట ఎస్టీల రిజర్వేషన్ మీదనే సంతకం పెడతానని బహిరంగ సభలో ప్రకటించిన ఆయన మాట నిలబెట్టుకో లేదన్నారు. రిజర్వేషన్లు పెంపు ఆలస్యం కావడంతో ఇప్పటికే ఎస్టి నిరుద్యోగులు 8 వేల ఉద్యోగాలను కోల్పోవలసి వచ్చింది అన్నారు. మెడికల్, ఇంజనీరింగ్, ఫార్మసీ, లా, ఎంబీఏ, ఎంసీఏ లాంటి వృత్తి వృత్తిపరమైన సీట్లను గిరిజనులు కోల్పోవడం జరిగిందన్నారు. ఆర్టికల్ 16(4) ప్రకారం ఎస్టి, ఎస్సి జనాభా మేరకు రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నా సీఎం కేసీఆర్ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ రిజర్వేషన్ పెంపుకు చర్యలు తీసుకోవాలని లేకుంటే ఎన్టీఆర్ స్టేడియంలో జరగనున్న తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్రనాయకులు రామావత్ చందు నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ప్రకారం తేదీ 26 జనవరి 1950 రిజర్వేషన్ అమలులోనికి వచ్చిన విషయం వాస్తవమే. అయితే అప్పట్లో భారత రాజ్యాంగం 36 కోట్ల జనాభా ప్రతిపాదిక ప్రకారం అమలు చేయబడినది. 75 సంవత్సరాలు గడిచిన అదే నిష్పత్తిని దృష్టిలో ఉంచుకొని 140 కోట్ల జనాభాకు అదే నిష్పత్తితోనే అమలు ఎంతవరకు కరెక్ట్. గత ప్రభుత్వాలు అంటే సమైక్య రాష్ట్రంలో అప్పటి మన భారత ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారు తెలంగాణ గిరిజనులకు 1976లో రిజర్వేషన్ కల్పించింది. ఆ ప్రతిఫలాలను అందుకొని ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఐపీఎస్ ఐఏఎస్ ఐఎఫ్ఎస్సి మరియు గ్రూప్ వన్ గ్రూప్ ఉద్యోగులతో ప్రమోషన్లతో అభివృద్ధ. ఆ తర్వాత స్వర్గీయ ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పటి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ జీవో 167, 1986 లో గిరిజన రిజర్వేషన్ నాలుగు శాతం నుంచి ఆరు శాతానికి పెంచడం జరిగింది రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో గిరిజన జనాభా 12% అని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నావతు గాంధీ నాయక్, బంజారా సంఘం కార్యదర్శి, ఓయూ జెఏసి నాయకులు బాలు నాయక్, ఓయూ జేఏసీ నాయకులు సురేష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు చందూలాల్ రాథోడ్, వినోద్ రాథోడ్, సేవాలాల్ బంజారా సంఘం ప్రధాన కార్యదర్శి మాలోత్ నవీన్ నాయక్, శేఖర్ నాయక్ తో పాటు అద్రమబాయి పలువురు పాల్గొన్నారు.

# లేట్ నైట్ అయినా సరే.. చిటికెలో డెలివరీ

**ఇదే బాటలో జెప్టో అడుగులు**

**గ్రోసరీ ఈ కామర్స్‌లో మరింత పోటీ**



న్యూఢిల్లీ: అర్ధరాత్రి సమయంలోనూ కిరాణా సరుకులు మీ ఇంటికి చేర్చే రోజు వస్తుందని ఊహించారా..? దీన్ని నిజం చేసింది స్విగ్గీ ఇన్‌స్టామార్ట్. గ్రోసరీ విభాగంలో ఈ కామర్స్ సంస్థల మధ్య పోటీ మామూలు స్థాయిలో లేదనడానికి ఇదొక తాజా ఉదాహరణ. కస్టమర్ల అవసరాలను తీర్చడం, మార్కెట్ వాటా పెంచుకోవడం ఈ రెండు అంశాలే ప్రామాణికంగా గ్రోసరీ ఈ కామర్స్ సంస్థలు వ్యూహాలను అమలు చేస్తున్నాయి. పోటీ తీవ్రంగా ఉండడం వల్లే 10 నిమిషాల్లో డెలివరీ సదుపాయం పుట్టుకొచ్చింది. ఆర్డర్ చేసి, టీ తాగేలోపే కిరాణా సరుకులు తెచ్చివ్వడం కస్టమర్లను సైతం ఆశ్చర్యచకితులను చేసిందని చెప్పుకోవాలి. ఇలా కొత్త ఆలోచనలతో పోటీ సంస్థలపై పైచేయి సాధించేందుకు కంపెనీలు ఎత్తులు వేస్తున్నాయి. ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ అనుబంధ గ్రోసరీ సంస్థ ఇన్‌స్టామార్ట్.. తెల్లవారుజాము వరకు గ్రోసరీ డెలివరీకి శ్రీకారం చుట్టింది. పరిశ్రమలో ఈ సేవలు ప్రారంభించిన మొదటి సంస్థగా నిలిచింది. కొన్ని ఎంపిక చేసిన ప్రాంతాల్లో ముందుగా ఈ సేవలను అందిస్తోంది.

**3 గంటల వరకు.. :** "తెల్లవారుజామున మూడు గంటల వరకు మా సేవలు తెరిచే ఉంటాయి. అప్పటివరకు మీకు కావాల్సిన వాటిని డెలివరీ చేస్తుంటాం" అంటూ తన కస్టమర్లకు స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సందేశాలు పంపించింది. జూన్ వరకు చివరి 12 నెలల్లో ఆర్డర్ల పరంగా ఇన్‌స్టామార్ట్ 16 రెట్ల వృద్ధిని చూసింది. బెంగళూరు, ముంబై, హైదరాబాద్, చెన్నై జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయి.

"స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ దేశవ్యాప్తంగా 25 పట్టణాల్లో ఉదయం 7 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం ఒంటి గంట వరకు సేవలు అందిస్తోంది. స్టోర్ ఆపరేటర్లు, డెలివరీ భాగస్వాముల సహకారంతో కొన్ని పట్టణాల్లో మా కార్యకలాపాల సమయాన్ని మరింత పెంచుతున్నాం. కస్టమర్ల కోరిక మేరకు 5,000 ఉత్పత్తుల్లో కోరిన దాన్ని డెలివరీ చేస్తున్నాం"అని స్విగ్గీ అధికార ప్రతినిధి తెలిపారు.

**జెప్టో సైతం..**

ఈ విషయంలో జెప్టో సైతం స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌కు గట్టి పోటీనిచ్చేలా ఉంది. రోజంతా డెలివరీ సేవలను ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నట్టు తెలిపింది. "మేము ఇప్పటికే 10 పట్టణాల్లో అర్ధరాత్రి 1 గంట వరకు డెలివరీ సేవలను ఆఫర్ చేస్తున్నాం. ఇప్పుడు 24 గంటల పాటు సేవలను ప్రయోగాత్మకంగా ప్రారంభించాం. ఇది ఇంకా ఆరంభంలోనే ఉంది. కాకపోతే రాత్రి పూట ఆర్డర్లలో క్రమంగా వృద్ధి కనిపిస్తోంది" అని జెప్టో అధికార ప్రతినిధి వెల్లడించారు. "క్విక్ కామర్స్ కంపెనీలు రాత్రి డెలివరీలో పైచేయి సాధించగలవు. వాటికున్న డార్క్ స్టోర్లు, మినీ స్టోర్ల నెట్‌వర్క్ ద్వారా ఈ సేవలు ఆఫర్ చేసేందుకు వెసులుబాటు ఉంటుంది. 15-30 నిమిషాల్లోనే డెలివరీ చేయగలవు. బయటి విక్రయదారులపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు" అని పరిశ్రమవర్గాలు అంటున్నాయి. అయితే, ఈ సేవలు ఎంతకాలం పాటు కొనసాగగలవు? అన్నదే ప్రశ్నగా పేర్కొన్నాయి.




## ఆల్‌టైమ్ గరిష్టానికి.. జోరు మీదున్న ఎస్‌బీఐ షేరు!

ముంబై: స్టాక్ సూచీలు రెండోరోజూ డీలాపడ్డాయి. సెన్సెక్స్ 413 పాయింట్లు నష్టపోయి 60 వేల దిగువన 59,866 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 18 వేల స్థాయిని కోల్పోయింది. చివరికి 126 పాయింట్లు పతనమై 17,877 వద్ద నిలిచింది. డెరివేటివ్స్ వీక్లీ ఎక్స్‌పైరీ నేపథ్యంలో పలు రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. అధిక వెయిటేజీ ఇన్ఫోసిస్(3%), రిలయన్స్(ఒకశాతం) పతనమై సూచీలను ఏదశలోనూ కోలుకోనివ్వలేదు. అయితే ఆటో, మెటల్ రంగాలకు చెందిన చిన్న, మధ్య తరహా షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. డాలర్ మారకంలో రూపాయి విలువ 19 పైసలు క్షీణించి రూ.79.71 వద్ద స్థిరపడింది. ఆయిల్ కంపెనీల నుంచి డాలర్‌కు డిమాండ్ పెరగడంతో రూపాయిపై ఒత్తిడి పడిందని నిపుణులు తెలిపారు.

**లాభాల్లోంచి నష్టాల్లోకి...**

సెన్సెక్స్ 108 పాయింట్ల లాభంతో 60,454 వద్ద, నిఫ్టీ 42 పాయింట్లు పెరిగి 18,046 వద్ద ట్రేడింగ్‌ను ప్రారంభించాయి. ఒక దశలో సెన్సెక్స్ 329 పాయింట్లు, నిఫ్టీ 92 పాయింట్లను ఆర్జించాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు ప్రాధాన్యం ఇవ్వడంతో సూచీలు నష్టాల బాట పట్టాయి.

**మెప్పించని తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిస్టింగ్**

తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ షేరు లిస్టింగ్ తొలిరోజే నిరాశపరిచింది. బీఎస్ఈలో ఇష్యూ ధర రూ.510తో పోలిస్తే ఫ్లాటుగా రూ.510 వద్దే లిస్టయ్యింది. రూ.484.5 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకింది. కనిష్ట స్థాయిల వద్ద కొనుగోళ్ల మద్దతు లభించడంతో 0.5శాతం స్వల్ప నష్టంతో రూ.508 వద్ద ముగిసింది.

**పీవీఆర్ షేర్ల అమ్మకం**

మూడు ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్ ఈక్విటీ ఫండ్లు మల్టీప్లెక్స్ వ్యాపార సంస్థ పీవీఆర్‌కు చెందిన 40.45 లక్షల ఈక్విటీ షేర్లను ఓపెన్ మార్కెట్ ద్వారా విక్రయించాయి. ఈ లావాదేవీ విలువ రూ.759.14 కోట్లుగా ఉంది. ఫలితంగా బీఎస్ఈలో పీవీఆర్ షేరు 4.40 శాతం నష్టపోయి రూ.1,844 వద్ద స్థిరపడింది.

**కొనసాగిన ఎస్‌బీఐ రికార్డు**

రెండోరోజూ ఎస్‌బీఐ షేరు జీవితకాల గరిష్టాన్ని అందుకుంది. ట్రేడింగ్‌లోనూ ఒకశాతానికి పైగా లాభపడి రూ.579 వద్ద ఆల్‌టైం హై స్థాయిని తాకింది. చివరికి క్రితం ముగింపు(రూ.572)తో పోలిస్తే ఎలాంటి లాభ, నష్టానికి లోనవకుండా రూ.572 వద్ద స్థిరపడింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంకుల తర్వాత మార్కెట్ విలువ రూ.5 లక్షల కోట్లకు చేరిన మూడో బ్యాంకు, తొలి ప్రభుత్వరంగ బ్యాంకుగా అవతరించింది.

ఆటో షేర్లలో భాగంగా మారుతీ సుజుకీ షేరు ట్రేడింగ్‌లో నాలుగు శాతం లాభపడి రూ.9,351 వద్ద ఏడాది గరిష్టాన్ని తాకింది. చివరికి 3% పెరిగి రూ.9,245 వద్ద నిలిచింది.

## చిన్న కంపెనీల నిర్వచనం సవరణ

న్యూఢిల్లీ: చిన్న కంపెనీలకు నిబంధనల అమలు భారం తగ్గించడం కోసం కార్పొరేట్ మంత్రిత్వ శాఖ.. పెయిడప్ మూలధనం, టర్నోవర్ పరిమితులు సవరించింది. అంతేకాదు, చిన్న కంపెనీల నిర్వచనాన్ని కూడా సవరించింది. చిన్న కంపెనీల పెయిడప్ క్యాపిటల్ గరిష్ఠ పరిమితిని "రూ.2 కోట్లు మించకుండా" అన్న దాన్ని "రూ.4 కోట్లు మించకుండా" అని, టర్నోవర్ పరిమితిని "రూ.20 కోట్లు

# షాపింగ్ మాల్స్ సందడి, ఎన్ని పెరిగాయో తెలుసా?

**8 పట్టణాల్లో 16 కొత్త మాల్స్.. 15.5 మిలియన్ చదరపు అడుగులు..ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో ఎక్కువ**

న్యూఢిల్లీ: దేశంలో షాపింగ్స్ మాల్స్ వేగంగా విస్తరిస్తున్నాయి. 2020 నుంచి 8 ప్రధాన పట్టణాల్లో 16 కొత్త మాల్స్ తెరుచుకున్నాయి. కరోనా వంటి ఎన్నో ప్రతికూలతలు, సవాళ్లు ఉన్నా కానీ.. కొత్త మాల్స్ రూపంలో 15.5 మిలియన్ చదరపు అడుగులు వాణిజ్య స్థలం గత 30 నెలల్లో అందుబాటులోకి వచ్చింది. ఈ మేరకు నైట్‌ఫ్రాంక్ 'థింక్ ఇండియా, థింక్ రిటైల్ 2022' పేరుతో ఓ నివేదికను విడుదల చేసింది. 2019 డిసెంబర్ నాటికి దేశంలోని హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, ఢిల్లీ ఎన్‌సీఆర్, పుణె, అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నైలో 255 మాల్స్, వీటి నుంచి స్థూల లీజు విస్తీర్ణం 77.4 మిలియన్ చదరపు అడుగులు అందుబాటులో ఉంది. 2022 జూన్ నాటికి భారత్‌లో మొత్తం 92.9 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణం, 271 మాల్స్‌రూపంలో ఉన్నట్టు నైట్‌ఫ్రాంక్ తెలిపింది.



**గ్రేడ్ ఏ మాల్స్‌కు డిమాండ్..**

దేశ రాజధాని ప్రాంతంలో అత్యధికంగా 34 శాతం షాపింగ్ మాల్ విస్తీర్ణం ఏర్పాటై ఉంది. ముంబై 18 శాతం, బెంగళూరు 17 శాతం వాటా కలిగి ఉన్నాయి. "రిటైల్ రియల్ ఎస్టేట్ రంగం కొత్త పరిపక్వత దశకు చేరుకుంది. చిన్న సైజు నుంచి గ్రేడ్ ఏ మాల్స్‌కు ఆదరణ పెరుగుతోంది. ప్రస్తుతం ఉన్న గ్రేడ్ ఏ మాల్స్‌లో95 శాతం లీజు స్థలం నిండి ఉంది. నాణ్యమైన రియల్ ఎస్టేట్‌కు డిమాండ్‌ను ఇది తెలియజేస్తోంది. డెవలపర్ల నుంచి నాణ్యమైన ప్రాజెక్టుల అభివృద్ధి అవసరం"అని నైట్ ఫ్రాంక్ ఇండియా చైర్మన్, ఎండీ శిశిర్ బైజాల్ తెలిపారు.

రిటైల్ రియల్ ఎస్టేట్ రంగం.. పెట్టుబడులకు, రీట్‌లకు గొప్ప అవకాశం కల్పిస్తోందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న మాల్స్‌లో 39 శాతం విస్తీర్ణం గ్రేడ్ ఏ పరిధిలో ఉన్నట్టు నైట్‌ఫ్రాంక్ నివేదిక తెలిపింది. వీటి పరిధిలో స్థూల లీజు విస్తీర్ణం 36 మిలియన్ చదరపు అడుగులుగా ఉంది. టాప్- పట్టణాల్లో మొత్తం గ్రేడ్ ఏ మాల్స్ 52 ఉన్నాయి. గ్రేడ్ బీ కేటగిరీలో 94 మాల్స్ ఉండగా, 29.1 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణం లీజుకు అందుబాటులో ఉంది. గ్రేడ్ సీ పరిధిలో 125 మాల్స్ 27.8 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంతో ఉన్నాయి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038